ఇప్పటివరకు నాలుగు ఐటీఎఫ్ టైటిళ్లు సాధించా. అందులో లాస్‌ఏంజెల్స్ ఐటీఎఫ్ టైటిల్‌ను భారత క్రీడాకారిణుల్లో సానియా మీర్జా, కర్మాన్ కౌర్ తర్వాత గెలిచింది నేను మాత్రమే. గత ఏడాది ప్రతిష్ఠాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్ (ఫెడ్ కప్)లో పాల్గొన్న భారత జట్టులో కూడా స్థానం సంపాదించా. ఈ ఏడాది భారత నంబర్ వన్ ర్యాంక్‌ను అందుకున్నా. అంతర్జాతీయ స్థాయిలో 1300కు పైగా ర్యాంక్‌తో మొదలై, కెరీర్ ఉత్తమ 284వ ర్యాంక్‌కు చేరుకున్నా. ఆస్ట్రేలియా, ఫ్రెంచ్, యూఎస్ ఓపెన్ వంటి గ్రాండ్‌స్లామ్‌ల్లో ఆడాలంటే నా ర్యాంక్ 240 దిగువకు రావాలి. వచ్చే నెలలో దుబాయ్‌లో ఒక టోర్నీ ఉంది. అందులో గెలిస్తే జనవరిలో జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అర్హత సాధించే అవకాశం ఉంది. ప్రస్తుతం నా దృష్టి అంతా ఆ టోర్నీపైనే.



ఉబికిన గంగ

(5వ పేజీ తరువాయి)

మట్టం పెరిగింది. మేడ్చల్ జిల్లాలో భూగర్భజలాలు పెరిగాయి. నిత్యం నీటి కొరత ఎదుర్కొనే నగర శివారు మండలాల్లో భూగర్భజలాలు ఆశాజనకంగా ఉండడం విశేషం. దీంతో వచ్చే వేసవిలో శివారు మండలాల్లో నీటి ఇబ్బందులు పెద్దగా తలెత్తకపోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే రంగారెడ్డిజిల్లాలో అక్టోబరు నెలాఖరు నాటికి సగటు 7.71 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నట్లు నమోదైంది. ఆమనగల్‌లో 2.58మీటర్లు, అబ్దుల్లాపూర్‌మెట్ 3.66 మీటర్లు, నందిగామలో 3.72మీటర్లు, బాలాపూర్‌లో 4.5 మీటర్లు, కేశంపేటలో 4.53 మీటర్లు, కందుకూరులో 4.79మీటర్ల భూగర్భనీటి మట్టాలు నమోదయ్యాయి. ఇక వర్షాలు విస్తారంగా కురిసినప్పటికీ కొన్ని మండలాల్లో భూగర్భజలాలు ఆశించిన స్థాయిలో పెరగలేదు. తలకొండపల్లిలో 13.10 మీటర్లు, మంచాల 11.23 మీటర్లు, యాచారం 10.78 మీటర్లు, గండిపేట 10.17 మీటర్లు లోతులో భూగర్భజలాలు ఉన్నాయి.

హయత్‌నగర్‌లో అత్యధికం

గత మే నెలాఖరు నుంచి అక్టోబరు నెలాఖరు వరకు పరిశీలిస్తే రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా హయత్‌నగర్ మండలంలో భూగర్భజలాలు పెరిగాయి. హయత్‌నగర్ మండలంలో 11.27 మీటర్ల భూగర్భ నీటి మట్టం పెరగగా, శేరిలింగంపల్లిలో 9.86 మీటర్లు, సరూర్‌నగర్‌లో 9.32 మీటర్లు, శంకరపల్లిలో 9.08మీటర్ల నీటి మట్టం పెరిగాయి. అలాగే నందిగామలో 8.57మీటర్లు, తలకొండపల్లిలో 8.51మీటర్ల నీటిమట్టం పెరిగింది. ఇక అతి తక్కువగా గండిపేటలో 0.14 మీటర్ల నీటి మట్టం మాత్రమే పెరిగింది. ఈ ప్రాంతంలో జంట జలాశయాలు ఉన్నప్పటికీ ఇక్కడ అతి తక్కువగా భూగర్భజలాలు పెరగడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అలాగే మాడ్గులలో 0.91 మీటర్లు, మంచాలలో 1.92 మీటర్లు మాత్రమే భూగర్భజలాలు పెరిగాయి. ఇదిలా ఉంటే గత సెప్టెంబరు నెలాఖరుతో పోలిస్తే అక్టోబర్ నెలాఖరుకు దాదాపు 0.10 మీటర్ల భూగర్భజలాలు పెరిగాయి.

మూడు జిల్లాల్లో వర్షపాతం (మి.మీ)

జిల్లా	సగటు	కురిసిన వర్షపాతం	శాతం (పెరుగుదల)
రంగారెడ్డిజిల్లా	640.5	758.4	18
వికారాబాద్‌జిల్లా	714.4	963.9	35
మేడ్చల్‌జిల్లా	708.8	789	11

యాసంగికి ఢోకా లేనట్టే..

ఈ ఏడాది భారీగా కురిసిన వర్షాల కారణంగా భూగర్భజలాలు దండిగా పెరగడంతో ఉమ్మడి జిల్లాలో యాసంగి పంటలకు ఢోకా ఉండదని భావిస్తున్నారు. వర్షాలు బాగా కురవడంతో వానాకాలం పంటల సాగు కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా వరి సాగు మరింత పెరిగింది. నైరుతి రుతుపవనాలు కొనసాగుతున్నందున ఇంకా వర్షాలు పడే అవకాశం ఉంది. దీంతో భూగర్భజలాలు మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ కారణంగా ఈ యాసంగిలో పంటలకు పెద్దగా ఇబ్బందులు ఉండవని, పుష్కలంగా నీరు లభ్యత ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. భూగర్భజలాలు అందుబాటులో ఉండడంతో యాసంగి పంటల సాగు కూడా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్



పరిగి,నవంబరు 6(ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్ అన్నారు. బుధవారం పరిగిలోని ఎస్వీ గార్డెన్‌లో సైబర్ క్రైంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రెడిట్‌కార్డుల మోసం, గుర్తింపుచౌర్యం, అపహరణ లాంటి నేరాలు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయని, వీటి పట్ల జాగ్రత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనేక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి మోసాలకు పాల్పడుతుంటారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియకుడా ఆన్‌లైన్ లావాదేవీలు చేయరాదని సూచించారు మోసాలకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

వికారాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డీఎంహెచ్‌వో వెంకటరమణ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో 'డ్రగ్స్ తీసుకోవద్దు' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యవత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను, కుటుంబాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాల వినియోగం ఒక ఫ్యాషన్‌గా భావిస్తున్నారన్నారు. యువత మంచి భవిష్యత్తు కోసం క్రీడలు, సామాజిక కార్యక్రమాలు, ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారులు రవీంద్ర యాదవ్, నిరోశా, రేణుకుమార్, జయరాం, మహేష్, మురళీ, పాల్గొన్నారు.

రేవ్ పార్టీలు జరిగితే ఎస్ఐ, సీఐలపై వేటు

ఐజీ సత్యనారాయణ • నవాబుపేట పీఎస్ సందర్శన



నవాబుపేట పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఐజీ సత్యనారాయణ

నవాబుపేట, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఫాంహౌస్‌లలో ఫంక్షన్ల పేరుతో రేవ్ పార్టీలు జరిగితే అందుకు ఎస్సై, సీఐలపై వేటు తప్పదని ఐజీ సత్యనారాయణ అన్నారు. బుధవారం నవాబుపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పదేళ్ల క్రితం నేరాలు ఎక్కువగా ఉండేవని, ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయన్నారు. రాత్రివేళ అక్రమ మైనింగ్ జరిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ మైనింగ్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించి పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయన వెంట ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ నవీన్‌కుమార్, ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొడంగల్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గురునాథ్‌రెడ్డి

బొంరాస్‌పేట్/దోమ/దౌల్తాబాద్/మోమిన్‌పేట్/కొడంగల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ మద్దతు ధర కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి అన్నారు. కొడంగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి ప్రారంభించారు. అంతేకాకుండా ఎంపీడీవో మహేశ్‌బాబు పాలెపల్లి, అయినాపూర్, బ్రహ్మణపల్లి, కిష్టాపూర్, కొండాయపల్లి, దిర్సంపల్లి గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కొడంగల్‌లోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేవ్యానాయక్, కోటంరాములు, వెంకట్రాములు మాట్లాడారు. మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని అయ్యప్ప కాటన్‌మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ అన్నారు. మెట్లకుంట, ఏర్పుమళ్ల, చిలుముల్‌మైలారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్ అంజిల్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు ఆరబెట్టిన, చెత్త తేమ లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డీఆర్‌డీవో శ్రీనివాస్ మోహన్‌బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మీ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు అందుబాటులో ఉండాలి

కొడంగల్ (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేకు ప్రజలు అందుబాటులో ఉంటూ ఎన్యూమరేటర్‌లకు సహకరించాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో నిర్వహించిన సర్వేను తనిఖీ చేశారు. సర్వేలో తప్పుకు తావు ఇవ్వకుండా ప్రతీ కుటుంబం నుంచి సమగ్ర వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం అప్పాయిపల్లి గ్రామంలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కులగణనతో బీసీలకు మంచి రోజులు



ర్యాలీలో లాల్‌కృష్ణప్రసాద్, నాయకులు,విద్యార్థులు

పరిగి, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): బీసీ కులగణనకు శ్రీకారం చుట్టడం, విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడాన్ని హర్షిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం పరిగిలో భారీ ర్యాలీ నిర్వహించారు. అమరవీరుల చౌరస్తాలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాల్‌కృష్ణప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి కె.హన్మంత్‌ముదిరాజ్ మాట్లాడారు. కులగణనతో బీసీల సంఖ్య తేలితే అప్పుడు బీసీ సత్తా ఏమిటో తెలుస్తుందన్నారు. భవిష్యత్తులో బీసీలకు మంచి రోజులు రానున్నాయని డీసీసీ ప్రధానకార్యదర్శి కె.హణ్మంత్‌ముదిరాజ్, సీపీఎం కార్యదర్శి ఎం.వెంకటయ్యమాజీవైస్ఎంపిపిలు కె.సత్యనారాయణ, డి.అశోక్, పి.చిన్ననర్సింహులు, శివకుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఓట్లు వేసేది బీసీలు.. అధికారం ఓసీలకు

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ● వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, నవంబరు 6: బీసీలు ఓట్లు వేస్తే ఓసీలు అధికారం చేపడుతున్నారని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ 50 శాతంకు పైగా ఉన్న బీసీలు ఓట్లు వేస్తే ఓసీలు మాత్రం అధికారం చేలాయిస్తున్నారన్నారు. ప్రభుత్వం కులగణన కార్యక్రమం చేపట్టడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బీసీలను విద్యావంతులను చేయాలని, పెద్ద లీడర్లను చేయాలని అనడంతో పక్కనే ఉన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పందిస్తూ నువ్వు వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామ చేస్తే వజ్రేష్‌యాదవ్ ఎమ్మెల్యే అయి మంత్రి అవుతాడని అన్నారు. ఓసీలు రాజ్యమేతున్నారని అనడం కాదు ఎమ్మెల్యే పదవిని త్యాగం చేసి బీసీలకు ఇవ్వాలని అనడంతో అక్కడున్న వాళ్లంత కొద్దిసేపు నవ్వుకున్నారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ ఛైర్మన్ మాధవరెడ్డి, కమీషనర్ చంద్రశేఖర్, ఎంపీడీవో గీతారెడ్డి, డిప్యూటీతహసీల్దారు రాజేందర్, పాల్గొన్నారు. అంతేకాకుండా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నానగర్, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో సమగ్రకుటుంబ సర్వేను పరిశీలించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో ఛైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ ఉషారాణి ఆధ్వర్యంలో సర్వేను ప్రారంభించారు. ఎన్యూమరేటర్లు చేపట్టిన కులగణన సర్వేను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ పరిశీలించారు. బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల్లో ఎన్యూమరేటర్లు కులగణన సర్వే నిర్వహించారు. మోమిన్‌పేట్ మండలంలో కుల గణన సర్వేను ఆర్‌ఐ గోవర్ధన్ పరిశీలించారు. కులకచర్ల, చౌడాపూర్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లో కులగణన సర్వేను ప్రారంభమైంది. తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేటలో గల 8, 9వ వార్డుల్లో వార్డు కౌన్సిలర్ సురేష్‌తో కలసి మున్సిపల్ ఛైర్మన్ రాజేశ్వర్‌రావు సమగ్ర ఇంటింటి కటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాండూరు మండల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు రవి, షర్రోజీ, వీరప్పలు ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు. పూడురు మండల పరిధిలోని బాకాపూర్, చెంచుపల్లితోపాటు వివిధ గ్రామాల్లో ఎంపీడీవో ఇంటింటికి వెళ్లి పరిశీలించారు.అయితే సమగ్ర కుటుంబ సర్వేలో ముదిరాజ్‌లు తమ కులాన్ని తప్పకుండా నమోదు చేయించుకోవాలని మెప్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకటయ్య కోరారు. బుధవారం ఆయన పరిగిలో మాట్లాడుతూ, సమగ్ర సర్వేలో ఫారం-7వ కాలంలో కులం ముదిరాజ్ అని ఖచ్చితంగా రాయించాలని సూచించారు. మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం, నాగిశెట్టిపల్లి గ్రామాల్లో ఏఎంసీ ఛైర్మన్ నర్సింహులుయాదవ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మేడ్చల్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి ప్రారంభించారు. ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. తూంకుంట మున్సిపల్‌లో సర్వే కార్యక్రమాన్ని బుధవారం వజ్రేష్‌యాదవ్ పరిశీలించారు. కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్‌రెడి పాల్గొన్నారు. కాగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కుల గణన సర్వే నిర్వహణకు కేటాయించిన సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు అధికారిక ఉత్తర్వులు జారీ కానందున ఫీల్డ్ లెవల్‌లో సమస్యలకు దారితీసే అవకాశం ఉందని యాలాల మండల పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులు పేర్కొన్నారు. ఈ విషయమై బుధవారం కృష్ణారెడ్డితోపాటు కార్యదర్శి రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంపీడీవోను కలిసి వివరించారు. ఇందుకు ఎంపీడీవో స్పందిస్తూ గురువారం వరకు అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇస్తామని హామీఇచ్చారు.



ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



కొడంగల్: సర్వేను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, అధికారులు



మేడ్చల్‌లో సర్వేను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ దీపిక

న్యూస్ బాక్స్

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

మోమిన్‌పేట్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): పేదప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడుమన్నె శంకర్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 12 మంది లబ్ధిదారులకు రూ.4లక్షల 76 వేల 500 చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, సిరాజుద్దీన్, మానెయ్యయాదవ్, సుభాష్‌గౌడ్, ఏరాజ్‌పాష పాల్గొన్నారు.

ఆవులకు గర్భకోశ పరీక్షలు చేయించాలి

మోమిన్‌పేట్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): గేదెలు, ఆవులకు తప్పనిసరిగా గర్భకోశ పరీక్షలు చేయించాలని పశుసంవర్థక శాఖ జిల్లా అధికారి సదానందం అన్నారు. మండలంలోని వెల్‌చాల్ గ్రామంలో బుధవారం 23ఆవులు, గేదెలకు గర్భకోశ పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యురాలు గీత, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

మోమిన్‌పేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఎంఈవో మల్లేశం అన్నారు. బుధవారం పల్లెగుట్ట తండా, సయ్యద్ అలీపూర్, ఇజ్రాచిట్టెంపల్లి, కేసారం తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు మెనూ ప్రకారం భోజనం, పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ శ్రీనివాస్, బుచ్చయ్య పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గం

మేడ్చల్‌టౌన్, నవంబరు6(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మండలటీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.నూతన్‌కల్ జిల్లాపరిషత్‌పాఠశాలలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మాధవరెడ్డి అధ్యక్షతనకె.విజయ భాస్కర్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అధ్యక్షుడిగా కె.జనార్ధన్, ఉపాధ్యక్షులుగా వి.మల్కయ్య, వి.అమృత, ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్, సహాయ కార్యద ర్శులుగా వి.చక్రధర్‌రావు, ఏకే.పెంటమ్మ, ఎస్.హిమబిందు, కోశాధికారిగా పి.శేఖర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం.ప్రభాకర్. జిల్లా కార్యాలయం బేరర్‌గా ఎస్ కే.నారాయణ ఎన్నికయ్యార్య రు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్‌టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజబొల్లారం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపడుతున్నారు. ఈక్రమంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తాండూరు రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): జినుగుర్తి తెలంగాణ మోడల్‌స్కూల్‌లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేవలం డ్వాక్రా మహిళా సంఘంలో ఉన్న సభ్యులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ఈనెల11వ తేదీ లోపు మోడల్ స్కూల్‌లో దరఖాస్తు అందజేయాలన్నారు. వివరాలకు 8096226651 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

భద్రత కోసం సీసీ కెమెరాలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : భద్రత కోసం దేవాలయాలు,మజీద్‌లు, చర్చీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఘట్‌కేసర్ సీఐ పరుశురాం తెలిపారు. బుధవారం రాత్రి ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌లో సీఐ పరుశురాం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల సమయంలో అందరు సోదరభావంతో కలిసిమెలిసి ఉండి ఒకరికొకరు గౌరవించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీఐ శ్రీనివాస్, అడ్మిన్ ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.



కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యేలు

పరిగి,నవంబరు 6(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌజ్‌లో పరిగి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యేలు కె.మహేశ్‌రెడ్డి, ఎం.ఆనంద్‌లు కలిశారు. కేసీఆర్ ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత గురించి కేసీఆర్ మాజీ మ్మెల్యేలను అడిగి తెలుసుకున్నారు.

జిల్లాస్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

కులకచర్ల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి అండర్-17 విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో ముజాహిద్‌పూర్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులు మనీషా ద్వితీయ స్థానం, 1500 మీటర్ల పరుగు పందెంలో శృతి తృతీయ స్థానం, హైజంప్‌లో నందిని ద్వితీయ స్థానం, అండర్-14 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో అంకిత తృతీయ స్థానం సాధించారు.

సహకార సంఘానికి భూమి అప్పగింత

మర్పల్లి, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): మర్పల్లిలోని సర్వే నెం.116లో 8 గుంటల భూమిని మర్పల్లికి చెందిన కీర్తిశేషులు సింగంశెట్టి ప్రమీల, గుండయ్య వారసులు సింగంశెట్టి ప్రభాకర్‌గుప్త, సింగంశెట్టి శ్రీనివాస్‌గుప్త, కీర్తిశేషులు చంద్రశేఖర్‌గుప్తా కుమారుడు రాహుల్‌గుప్త మర్పల్లి సహకార సంఘానికి అందిస్తున్నట్లు దానపత్రం అందించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్

వికారాబాద్/యాలాల/తాండూరు రూరల్/బషీరాబాద్,నవంబరు 6 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగించుకోవాలని మునిసిపల్ చైర్‌పర్సన్ మంజులరమేష్ అన్నారు. గురువారం కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని చైర్ పర్సన్, రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అలాగే మునిసిపల్ పరిధిలోని 3వ వార్డు ఎన్నెపల్లి, 4వవార్డు శివారెడ్డిపేట, 15వ వార్డులో, మారుతి నగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన యూజీడీ పైప్‌లైన్ పనులను మునిసిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డితో కలిసిప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చందర్‌నాయక్ , మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, రాజశేఖర్‌రెడ్డి, మంజుల ముత్యంరెడ్డి, అనంత్‌రెడ్డి, డీఈ రాకేష్ రెడ్డి, పాల్గొన్నారు. డీసీఎంఎస్ తాండూరుబ్రాంచ్ ఇన్‌చార్జీ ఎల్లయ్య బుధవారం చెంగోల్ గ్రామంలో కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాముయాదవ్, కృష్ణయ్య, నర్సింహారెడ్డి, ఖాసీం, షైబు, నాగరాజు,నర్సింహులు, రాములు పాల్గొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని యాలాల ఐకేపీ అధికారి ప్రమీల పేర్కొన్నారు. విశ్వనాథ్‌పూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నవాంద్గీ పీఏసీఎస్ వైస్ ఛైర్మన్‌అజయ్‌ప్రసాద్ అన్నారు. కాశీంపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంజుల రమేష్

మెరుగైన వైద్యసేవలు అందించాలి

బొంరాస్‌పేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీంద్రయాదవ్ సూచించారు. బుధవారం ఆయన దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్‌లో పీహెచ్‌సీ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. సబ్ సెంటర్‌లో కొనసాగుతున్న పీహెచ్‌సీని నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి మార్చి రోగులకు సేవలు అందించాలని తెలిపారు. నూతన భవనం పూర్తయ్యేంత వరకు గ్రామ పంచాయతీలోనే వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం చిలుముల్‌మైలారం, గౌరారం గ్రామాల్లో సబ్ సెంటర్‌లను తనిఖీ చేశారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్‌యాదవ్

జిల్లాలో మెట్రోలైన్‌ను విస్తరించాలి

మేడ్చల్ టౌన్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని మరి కొన్ని ప్రాంతాల్లో మెట్రో రైలు సేవలను విస్తరించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు పి.విక్రమ్‌రెడ్డి, అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా బీజేపీ నాయకులతో కలిసి మెట్రోరైల్ ఎండీ వీఎస్‌రెడ్డిని వారు కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...నగరంలోని ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు, మూసాపేట్ నుంచి దుండిగల్ వరకు , సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట్ వరకు మెట్రోలైన్ ఏర్పాటు ప్రతి పాదనను రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఆయన కోరారు. మెట్రోరైల్ విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తగిన నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మెట్రో కొత్త లైన్ల విస్తరణలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని అర్బన్, రూరల్ ప్రాంతాలకు తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, విగ్రేష్, నాయకులు కాంతా రావు, మెట్రో సాధన సమితి నాయకులు సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీఎస్ రెడ్డితో సమావేశమైన బీజేపీ నాయకులు

కొబ్బరిబోండంపై అమ్మవారు!

వికారాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): కలశం మీది కొబ్బరి బోండంపై అమ్మవారు దర్శనమివ్వడంతో గ్రామస్తులు చూసేందుకు తరలివచ్చారు బంట్వారం మండలం యాచారం గ్రామంలో దసరా పండుగ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠాపన చేసి నిత్య పూజలు చేశారు. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన సంజీవరెడ్డి వేలంలో అమ్మవారికలశాన్ని దక్కించుకున్నాడు. అయితే ఆ కలశాన్ని వికారాబాద్‌లో తన నివాసంలోని దేవుడిగదిలో ప్రతిష్ఠించారు. బుధవారం పూజ చేసేందుకు వెళ్లిన సంజీవరెడ్డి కుటుంబసభ్యులకు అనుకోని రూపం కలశంపై ఉన్న కొబ్బరిబోండంపై కన్పించింది. గమనించి చూస్తే సాక్షాత్తు అమ్మవారి రూపం దర్శనమిచ్చింది. అమ్మవారి అనుగ్రహం వల్లే ఈ రూపం కన్పించిందని గ్రామస్తులు కుటుంబసభ్యులు భావిస్తున్నారు. ఆ దృశ్యం చూసేందుకు చుట్టుపక్కల వారు తరలివచ్చారు.



మూఢ నమ్మకాలతో మోసపోవద్దు

యాలాల, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు మూఢ నమ్మకాలతో మోసపోవద్దని తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం షైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత బృందం ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. యాలాల ఎస్ఐ శంకర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అవకతవకలపై విచారణ

కొడంగల్ రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉడిమేశ్వరం గ్రామంలో ఓటరు జాబితాలో అవకతవకలపై ఎంపీడీవో విచారణ చేపట్టారు. నెల రోజుల క్రితం ఓటరు జాబితాలో సవరణ కార్యక్రమంలో భాగంగా కార్యదర్శి ఓ వర్గానికి మద్దతుగా ఓ వార్డులోని ఓటర్లను మరో వార్డులోకి చేర్చారని గ్రామస్తులు కలెక్టర్, పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం బుధవారం ఎంపీవో జైపాల్‌రెడ్డి గ్రామంలో విచారణ చేపట్టారు. నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.

సర్వే షురూ

(5వ పేజీ తరువాయి)

స్టిక్కర్లు వేసిన ఇంటింటికీ తిరిగి తమకు ఇచ్చిన సర్వే షీట్లలో కుటుంబం వివరాలను సమగ్రంగా నమోదు చేయనున్నారు. ఇంటింటికీ తిరిగి ఒక్కో కుటుంబం వద్ద 75 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని యజమానిని అడిగి నమోదు చేసుకుంటారు. ఒక్కో కుటుంబం సమాచారం సేకరించేందుకు 30 నుంచి 40 నిమిషాల వరకు సమయం పట్టే అవకాశం ఉందని ఎన్యూమరేటర్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే, బుధవారం కలెక్టర్ ప్రతీక్ జైన్ వికారాబాద్ మునిసిపాలిటీ, వికారాబాద్ మండలం, గొట్టిముక్కుల గ్రామానికి వెళ్లి సర్వేపై ఆరా తీశారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లుకు సమగ్ర సమాచారం ఇచ్చేందుకు కుటుంబ యజమానులు ఆధార్, రేషన్ కార్డులు, ధరణి పట్టాదారు పాస్ పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ప్రజలకు సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ప్రజలకు తెలిసే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో కూడా బుధవారం సర్వేలో భాగంగా ఇళ్లకు స్టిక్కర్లు అందజేశారు. ఘట్‌కేసర్ మండలంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ గౌతమ్ కీసర, శామీర్‌పేట మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించి సర్వే తీరును పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్‌లు విజయేందర్ రెడ్డి, రాధికాగుప్తాలు సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులు కూడా సర్వేలో ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ : జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ఇళ్లకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వికారాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ 26 ఇష్కాఖాన్ భాగ్ కాలనీ, వికారాబాద్ మండలం గొట్టిముక్లలో సమగ్ర కుటుంబ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యూమరేటర్లు సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. సర్వే ఫారంలో ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పులు నింపవద్దని, ఏమైనా సందేహాలు ఉంటే సూపర్‌వైజర్లు, లేదా మునిసిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎంపీడీవో వినయ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఒకే వ్యక్తి రెండుచోట్ల వివరాలు ఇవ్వొద్దు

పరిగి: సర్వేలో ఒకే వ్యక్తి రెండు చోట్ల వివరాలను ఇవ్వకూడదని కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. బుధవారం ఆయన పరిగిలోని ఐదో వార్డులో, సుల్తాన్‌పూర్ గ్రామంలో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. కులగణన వివరాల సేకరణకు ముందు ఇంటికి స్టిక్కర్ వేయాలని సూచించారు. ఒక వ్యక్తి, ఒకే కుటుంబం రెండు ప్రాంతాల్లో వివరాల నమోదు చేసుకోరాదని సూచించారు. ఆధార్‌కార్డు ఎక్కడున్నా నివాసం ఉన్న ప్రాంతాల్లో నమోదు చేసుకోవచ్చని సూచించారు. సర్వేను ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో శ్రీనివాస్, తహశీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీడీవో కరీం, కమిషనర్ వెంకటయ్య, ఎంఈవో గోపాల్, ఆర్ఐ పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

కీసర : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం నాగారం మున్సిపల్ పరిధిలోని గోధుమకుంటలో సర్వేను ఆయన అదనపు కలెక్టర్ రాధిక గుప్తాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువు పూర్తయ్యే సరికి కచ్చితమైన కుటుంబాల సంఖ్య రావాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఇక్కడ ఇళ్లుండి, ఇతర జిల్లాలో నివాసముంటున్న వారు ఒకచోట మాత్రమే వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.ఎన్యూమరేటర్లుకు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాలను భద్రపరిచే విధంగా అవసరమైన ఫైల్ ఫోల్డర్లును బ్యాగులు అందజేయాలన్నారు. అదే విధంగా సర్వేలో భాగంగా ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో వినోద్ కుమార్, గ్యామా, అశోక్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్


గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసు ఛేదన

- డబ్బుల కోసమే ఇద్దరి మధ్య గొడవ
- ఇనుప రాడ్డుతో క్లీనర్‌ను హత్య చేసిన డ్రైవర్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీధర్‌రెడ్డి

బొంరాస్‌పేట్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి హత్య ఘటనలో ఓ చిన్న కాగితం ముక్క ద్వారా పోలీసులు కేసును ఛేదించారు. బుధవారం ఇందుకు సంబంధించిన వివరాలను సీఐ శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. మృతుడు అమన్ (23)ను హత్య చేసిన నిందితుడు డ్రైవర్ అనూప్‌శుక్లా (28) ఇద్దరు ఉత్తరప్రదేశ్‌కు చెందినవారే. డ్రైవర్ అనూప్‌శుక్లా యూపీలో పాత నేరస్తుడు. జైలు శిక్ష అనుభవించి పని కోసం తెలంగాణకు వస్తుండగా గత నెల 23న నాగ్‌పూర్‌లో అమన్‌తో పరిచయం ఏర్పడింది. అమన్‌కు కూడా పని లేకపోవడంతో హెల్పర్‌గా అనూప్‌శుక్లా వెంబడి చేవెళ్లకు వచ్చారు. చేవేళ్లలో పావని రోడ్‌లైన్స్‌లో అనూప్ శుక్లా డ్రైవర్‌గా చేరాడు. అమన్ అతని వెంటే ఉంటున్నారు. వారం రోజులు గడిచిన తర్వాత డబ్బుల కోసం డ్రైవర్, హెల్పర్‌ల మధ్య గొడవ జరిగింది. గమనించిన పావని రోడ్ లైన్స్ గుమాస్తా శ్రీకాంత్ వారించి డ్రైవర్ వెంబడి ఈ నెల 31న పనిలోకి పంపించాడు. మిరియాన్‌లోని చిట్టినాడుసిమెంట్ ఫ్యాక్టరీ నుంచి సిమెంట్ లోడ్‌తో బయలుదేరారు. ఈ నెల 2న తాండూర్ మీదుగా వస్తూ రైల్వే ఫ్లైఓవర్ దగ్గర మళ్లీ డబ్బుల కోసం గొడవ పడటంతో డ్రైవర్ అనూప్‌శుక్లా అమన్‌ను వీల్ రాడ్‌తో గట్టిగా కొట్టడంతో స్పృహ తప్పి లారీలో పడిపోయాడు. తుంకిమెట్ల సమీపంలోని వంతెన దగ్గరికి తీసుకొచ్చి పడేశాడు. రెండు రోజుల తర్వాత తెల్లవారుజామున తుంకిమెట్ల గ్రామానికి చెందిన తోలు వెంకటయ్య ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పరిశీలించగా మృతుడి దగ్గర ఓ కాగితంపై అర్జున్ భయ్యా అని హిందీలో, వెంకట్ అనేమరో లారీ డ్రైవర్ ఫోన్ నెంబరును గుర్తించి బొంరాస్‌పేట్ పోలీసులు విచారణ చేపట్టారు. వెంకట్ అనే డ్రైవర్‌కు మృతుడి ఫోటోలు వాట్సప్‌లో పంపించడంతో గుర్తించిన ఆయన వారం రోజుల క్రితం ఇద్దరు పనిలో చేరినట్లు తెలిపాడు. డ్రైవర్ అనూప్‌శుక్లాను పోలీసులు తాండూర్ రైల్వేస్టేషన్ దగ్గర బుధవారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. మృతుడు అమన్, నిందితుడు అనూప్ శుక్లా మధ్య డబ్బులు, మహిళా వ్యవహార విషయమై హత్యకు దారి తీసిందని సీఐ తెలిపారు.



నర్సిములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సోషల్ మీడియా కాంగ్రెస్‌కు వెన్నెముక

టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతిరెడ్డి

వికారాబాద్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటిది సోషల్ మీడియా విభాగమని టీపీసీసీ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి చామల రఘుపతిరెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్పీకర్ నివాసంలో సోషల్ మీడియా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. కష్టపడి పనిచేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు యాదగిరి, విజయ్, సిద్దయ్య, నందు, శ్రీకాంత్, నరేందర్ భరత్, వెంకట్, తులసీదాస్, అశ్రఫ్ అలీ, మహేందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన సోషల్ మీడియా కోట్‌పల్లి మండల నాయకుడు నర్సిములు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

'మాదిగల యుద్ధభేరి'కి తరలిన మాదిగలు

పరిగి/కులకచర్ల, నవంబరు 6(ఆంధ్రజ్యోతి): తుక్కుగూడలో జరిగిన మాదిగల యుద్ధభేరి సభకు పరిగి నుంచి మాదిగలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి లాజరస్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కులకచర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సొసైటీ ఛైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ మొగులయ్య జెండా ఊపగా వాహనాల్లో వెళ్లారు. సభకు తరలివెళ్లినవారిలో ఎమ్మార్పీస్ నాయకులు బి.వినోద్‌కుమార్, సురేష్, రాంచందర్, శ్యాం, ఆనంద్,రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

తాండూరు రూరల్, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సీసీఐ కరణ్‌కోట్‌గారం రైల్వే మెయింటెనెన్స్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రీజినల్ డిప్యూటీ లేబర్ కమిషనర్ సునీల్ సాహోను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ మెయింటెనెన్స్ కార్మికుల సమస్యల పై హెచ్‌ఆర్. పాల్, ఆయుష్ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ రాజు, రైల్వే కాంట్రాక్టర్ మధ్యన చర్చలు నిర్వహించారు. కార్మికుల సమస్య పరిష్కారానికి రీజినల్ డైరెక్టర్ సునిల్ సుముఖంతో సంతకాలు చేసినట్లు కార్మికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ టి.శరణప్ప, ఎల్లప్ప, అంజిలప్ప, దస్తప్ప, అన్నమయ్య, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు

జిల్లాలో టీడీపీకి పూర్వవైభవం

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ వెంకటేష్‌గౌడ్

యాలాల, నవంబరు 6(ఆంధ్రజ్యోతి) : వచ్చేస్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా తమ సత్తా చాటుతారని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ వెంకటేష్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన యాలాల మండల కేంద్రంలో విలేకరులతో మాట్లారు. జిల్లాలో టీడీపీకి పూర్వవైభవం తీసుకువస్తామని అన్నారు. ఒకప్పుడు టీడీపీ కుంచుకోటలైన తాండూరు, వికారాబాద్, చేవెళ్ల, పరిగి నియోజకవర్గాల్లో మళ్లీ బలోపేతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జీ సుభాన్, టీడీపీ నాయకులు హన్మంతు, తదితరులున్నారు.

పాలనలో ఐఏఎస్‌ల పాత్ర కీలకం

మేడ్చల్‌టౌన్, నవంబరు6 (ఆంధ్రజ్యోతి): దేశంలో సమగ్ర పాలనను అందించటంలో ఐఏఎస్ అధికారుల పాత్ర కీలకమని 21సెంచరీ ఐఏఎస్ అకాడమి ఫౌండర్ ఛైర్మన్ పి.కృష్ణ ప్రదీప్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ పరిధిలోని సీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ కళాశాలలో వింగ్స్ మీడియా, జీ5 మీడియా సంస్థల ఆధ్వర్యంలో యూపీఎస్‌సీ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు సెమినార్‌నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్రదీప్ మాట్లాడుతూ దేశంలోనే ఉన్నతమైన ఉద్యోగం ఐఏఎస్‌దేనన్నారు. కార్యక్రమంలో సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ జగ్గారెడ్డి, ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, గిరిప్రకాశ్, స్వేత తదిరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంఈవోకు సన్మానం

దోమ, నవంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ జీవితంలో అందించిన సేవలు గుర్తుండిపోతాయని పలువురు కొనియాడారు. దోమ మండలంలోని తిమ్మాయిపల్లి ఫంక్షన్ హాలులో బుధవారం బదిలీపై వెళ్తున్న ఎంఈవో హరిచందర్ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, గట్టినాయక్, గోవింద్‌నాయక్, రాములునాయక్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.